క్లుప్తంగా

ఆకట్టుకున్న యువకుడి కళాఖండం



అగ్గిపుల్లలతో రూపొందించిన ఆలోచనాత్మక చిత్రం

రాయవరం: దేశ 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని రాయవరం గ్రామానికి చెందిన ఇందుగమిల్లి సొదాగర్ అగ్గిపుల్లలతో రూపొందించిన చిత్రం పలువురిని ఆకట్టుకుంటుంది. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన దినంగా జనవరి 26న గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. రాజ్యాంగం అమలులోకి రాక ముందు ఎన్నో వివక్షలు, వ్యతిరేకతల మధ్య భారతావనిలో ఇబ్బందులు ఎదుర్కొన్నారనే విషయాన్ని ముళ్లబాటగా ఓ వైపు చిత్రించగా, మరో వైపు రాజ్యాంగం అమలులోకి వచ్చిన తర్వాత సామాన్యుడికి సైతం సామాజిక, న్యాయ, పౌర సేవలు చేకూరడాన్ని పూలబాటగా చిత్రంలో వర్ణించారు.

భాస్కరరావు మృతికి సంతాపం

మండపేట: సువర్ణ వర్తక సంఘం మాజీ అధ్యక్షుడు, కాపు అభ్యుదయ సంఘం స్థల దాత జొన్నల భాస్కరరావు ఇటీవల మృతి చెందిన కారణంగా పలువురు వైఎస్సార్ సీపీ, టీడీపీ నాయకులు ఆయనకు సంతాపం తెలిపారు. శనివారం కేపీ రోడ్డులోని జొన్నల నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపాన్ని తెలిపారు. హైకోర్టు న్యాయవాది టీవీ గోవిందరావు, నాయకులు శెట్టి నాగేశ్వరరావు, వెంటపల్లి జాన్‌మార్క్, పడాల జన్నయ్యకాపు, మృతుని సోదరుడు జొన్నల వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

మైనర్లకు వాహనాలిస్తే చర్యలు తప్పవు

కపిలేశ్వరపురం: మైనర్లకు వాహనాలను ఇస్తే చట్ట పరిధిలో చర్యలు తీసుకుంటామని అంగర ఎస్సై డి.రవికుమార్ అన్నారు. రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా శనివారం అంగరలోని సిద్ధార్థ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు రహదారి భద్రతా నియమాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ వాకా పరమేశ్వర అధ్యక్షతన నిర్వహించిన సదస్సులో చైర్మన్ డాక్టర్ వి.దివ్యశేఖర్, కరస్పాండెంట్ వాకా రాజా మాట్లాడుతూ విద్యార్థులు రహదారి నియమాలపై అవగాహనతో మెలగాలన్నారు. ఎస్సై రవికుమార్ మాట్లాడుతూ రహదారి ప్రమాదాల్లో అత్యధికం మానవ తప్పిదాల కారణంగా జరుగుతున్నాయన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ పి.రమణ, మహిళా పోలీస్ భవానీ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విలసవిల్లిలో నక్షత్ర, నవగ్రహ పూజలు

నెల రోజుల పాటు కార్యక్రమాల కొనసాగింపు

మండపేట: అమలాపురం నియోజకవర్గం ఉప్పలగుప్తం మండలంలోని విలసవిల్లిలో నెల రోజుల పాటు నక్షత్ర నవగ్రహ పూజలు జరగనున్నాయి. ఈ నెల 30న గురువారం నుంచి మొదలయ్యే పూజలను ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, సూర్యకుమారి దంపతుల చేతుల మీదుగా ప్రారంభించనున్నట్టు నిర్వాహక కమిటీ సభ్యులు సలాది సతీష్, రుద్రరాజు గిరిరాజు, సలాది పట్టాభి, కార్తీక్‌లు తెలిపారు. ఈ మేరకు శనివారం వారు వెంకటాయపాలెంలోని ఆయన నివాసానికి వెళ్లి ఆహ్వాన పత్రికను అందించారు. తోట దంపతుల చేతుల మీదుగా యాగ సంకల్పము, యాగశాల ప్రవేశం, వాస్తు యోగినీ క్షేత్రపాలక నవగ్రహ పూజలు, ప్రధాన మంటపారాధన తదితర కార్యక్రమాలను నిర్వహించనున్నట్టు తెలిపారు.

రాయపాటి కుటుంబానికి ఎమ్మెల్సీ తోట పరామర్శ

మండపేట: కేశవరం గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు రాయపాటి సుబ్బారావు ఇటీవల మృతి చెందారు. శనివారం గ్రామంలోని ఆయన నివాసం వద్ద నిర్వహించిన దినకర్మ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి దూలం వెంకన్నబాబుతో కలిసి ఆయన పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. తోట వెంట మాజీ సర్పంచ్ దూలం ఆనందరావు, మండపేట మున్సిపల్ కౌన్సిలర్ మెండు బాపిరాజు, వైఎస్సార్ సీపీ జేసీఎస్ కన్వీనర్ యరమాటి వెంకన్నబాబు, స్థానిక వైఎస్సార్ నాయకులు బందెల సాయిరాం, కొప్పిరెడ్డి ప్రసాద్, సలాది శివ, అల్లంపల్లి కిశోర్, గంధం సూరిబాబు, ఉండమట్ల శ్రీను తదితరులు ఉన్నారు.

లొల్లలో పశువైద్య శిబిరం

రాయవరం: మండలంలోని లొల్లలో శనివారం ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. సర్పంచ్ చాట్రాతి జానకి రాంబాబు ఈ శిబిరాన్ని ప్రారంభించారు. శిబిరంలో 86 పశువులకు పశు వైద్యాధికారిణి ఎ.నాగశ్రావణి వైద్య పరీక్షలు నిర్వహించారు. 18 మంది పశు పోషకులకు కాల్షియం సప్లిమెంట్స్‌ను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ వైట్ల సతీష్, పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపులో అర్హులకు అన్యాయం

పంచాయతీ సిబ్బందిపై మండిపడ్డ ఎమ్మెల్సీ త్రిమూర్తులు



పంచాయతీ సర్పంచ్, కార్యదర్శులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, కోఆర్డినేటర్ సూర్యప్రకాశ్‌లు

రామచంద్రపురం రూరల్: ద్రాక్షారామలో గత మూడు రోజులుగా ఆక్రమణలు తొలగిస్తున్న మార్కెట్ ప్రాంతాన్ని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, వైఎస్సార్ సీపీ కోఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాశ్‌లు శనివారం సందర్శించారు. అనంతరం ద్రాక్షారామ పంచాయతీకి ఆక్రమణల తొలగింపు బాధితులతో వెళ్లి పంచాయతీ సర్పంచ్ కొత్తపల్లి అరుణ, పంచాయతీ కార్యదర్శి పెట్టా సత్యనారాయణలను నిలదీశారు. కొంతమందికి డాక్యుమెంట్స్ ఉన్నప్పటికీ వారి భూమి పరిధిలోనికి వెళ్లి తొలగింపులు చేశారని ఆరోపిస్తున్నారని దానిపై సమాధానం చెప్పాలని అన్నారు. ఆక్రమణల తొలగింపు బాధితులకు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు మేర్నీడి వెంకటేశ్వరరావు, ఎంపీపీ అంబటి భవాని, వైస్ ఎంపీపీ శాకా బాబీ, సర్పంచ్‌లు పెమ్మిరెడ్డి దొరబాబు, యల్లమిల్లి సతీష్‌కుమారి, పంపన సత్యానందం, నాయకులు వాసంశెట్టి శ్యామ్, కర్రి అబ్బు, కోటిపల్లి అబ్బు, పెమ్మిరెడ్డి మురళీకృష్ణ, పిల్లి వెంకట శ్రీనివాస్, డేగల వెంకటరమణ, కొర్ల బాబీ పాల్గొన్నారు.

పార్కుల నిర్వహణపై అలసత్వం వద్దు

చైర్ పర్సన్ దుర్గారాణి



పార్కుల నిర్వహణపై అధికారులతో చర్చిస్తున్న చైర్‌పర్సన్ దుర్గారాణి

మండపేట: పట్టణంలోని పార్కులను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని, నిర్వహణలో అలసత్వానికి తావివ్వొద్దని మున్సిపల్ అధికారులకు చైర్‌పర్సన్ పతివాడ దుర్గారాణి సూచించారు. మున్సిపల్ కార్యాలయంలో శనివారం అధికారులతో ఆమె సమావేశమయ్యారు. పార్కుల నిర్వహణపై డీఈ కే శ్రీనివాస్, ఏఈలు పవన్‌కుమార్, ఆంజనేయులుకు పలు సూచనలు చేశారు. ఇప్పటికే పార్కుల స్థితిగతులపై పలు ఫిర్యాదులు అందాయన్నారు. ఇక నుంచి అటువంటివి పునరావృతం కాకుండా పార్కుల నిర్వహణపై శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రజలంతా ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రశాంతత కోరుకునేందుకు పార్కుల్లో సేద తీరుతారని అలాంటప్పుడు పార్కులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. పార్కుల్లో సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉండే విధంగా వారిపై దృష్టి సారించాలని ఆదేశించారు. ఇక నుంచి తాను రోజూ పార్కులను సందర్శన చేస్తానని ఆ సమయంలో సిబ్బంది కనిపించక పోయినా, పనితీరు నచ్చక పోయినా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని చైర్‌పర్సన్ దుర్గారాణి హెచ్చరించారు. వైస్ చైర్మన్ పిల్లి గనేశ్వరరావు, 8వ వార్డు కౌన్సిలర్ మందపల్లి రవికుమార్, కేర్ టేకర్లు పాల్గొన్నారు.

మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ మృతి

కాజులూరు: మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న కేఎస్ రంగనాయకులు మృతి చెందారు. గత రెండు నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన రెండు రోజుల క్రితమే డిశ్చార్జ్ అయ్యారు. ఆరోగ్యం కుదుట పడిందని అనుకుంటున్న తరుణంలో శనివారం అకస్మాత్తుగా పరిస్థితి విషమించి రామచంద్రపురంలోని ఆయన స్వగృహంలో తుదిశ్వాస విడిచారు.

మల్టీపర్పస్ బిల్డింగ్ నిర్మాణానికి భూమిపూజ

రామచంద్రపురం రూరల్: మండలంలోని ద్రాక్షారామలో ప్రసిద్ధి చెందిన ఆగావారి అద్దాల పంజా ప్రాంగణంలో ముస్లింల కోసం నిర్మిస్తున్న మల్టీపర్పస్ బిల్డింగ్‌కు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ కోఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాశ్ శనివారం భూమి పూజ నిర్వహించారు. రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్‌చంద్రబోస్ తన ఎంపీ నిధుల నుంచి ఈ భవన నిర్మాణానికి రూ.25 లక్షలు మంజూరు చేశారు. మత గురువు మీర్జా అస్కరీ హుస్సేన్, పంజా ధర్మకర్తలు, మైనారిటీ నాయకుల ఆధ్వర్యంలో సూర్యప్రకాశ్, జెడ్పీటీసీ మేర్నీడి వెంకటేశ్వరరావు, ఎంపీపీ అంబటి భవాని, వైస్ ఎంపీపీలు నరాల రాజ్యలక్ష్మి, శాకా బాబీ, గ్రామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ, వార్డు సభ్యురాలు షేక్ మహబూబ్ ఉన్నీసా తదితరులు ఆగా వారి అద్దాల పంజాను సందర్శించారు. అనంతరం కొత్తగా నిర్మిస్తున్న భవనానికి భూమి పూజ చేశారు. ఇండస్ట్రియల్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వాసంశెట్టి శ్యామ్, గ్రామ పెద్దలు కర్రి అబ్బు, కోటిపల్లి అబ్బు, నరాల ఏడుకొండలు, సర్పంచ్‌లు పెమ్మిరెడ్డి దొరబాబు, అంబటి తుకారం, వార్డు సభ్యులు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

దేశ భవితకు ఓటు వజ్రాయుధం



కె.గంగవరంలో సీనియర్ ఓటర్లకు సత్కారం



కాజులూరులో స్థానికులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న తహసీల్దారు జీఆర్ ఠాగూర్

- ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం
- ర్యాలీలు, మానవ హారాలు
- సీనియర్ ఓటర్లకు సత్కారాలు

మండపేట: 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకుని సమర్థవంతమైన నాయకుణ్ణి ఎన్నుకోవాలని మండపేట తహసీల్దార్ తేజేశ్వరరావు అన్నారు. 15వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని శనివారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ తేజేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి, జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ ఎం బాల సరస్వతి, మండల ప్రత్యేక అధికారి ఓ రామకృష్ణ, ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, విజ్ఞాన్, ఆదిత్య ప్రైవేటు విద్యా సంస్థల విద్యార్థులు పాల్గొన్నారు. తొలుత కేపీ రోడ్డులోని రథం సెంటర్ నుంచి ర్యాలీని ప్రారంభించి తహసీల్దార్ కార్యాలయం వరకూ ప్లకార్డులతో ప్రదర్శనగా వెళ్లారు. అక్కడ మానవహారం నిర్వహించి నినాదాలు చేశారు. డిప్యూటీ తహసీల్దార్ మెహెర్‌బాబా, టౌన్ ఎస్‌ఐ హరికోటి శాస్త్రి, మున్సిపల్ మేనేజర్ హరిమోహన్, కళాశాలల విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

కపిలేశ్వరపురం: రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు సామాజిక ప్రగతికి మెట్టు అని జాతీయ ఓటరు దినోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్న వక్తలు అన్నారు. మండలంలోని 19 గ్రామాల్లో శనివారం ఓటరు దినోత్సవం సందర్భంగా రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లోని సీనియర్ సిటిజన్‌లను సత్కరించారు. అంగర జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ముగ్గుల పోటీలను నిర్వహించి విజేతలకు సర్పంచ్ వాసా కోటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు అడ్డాల శ్రీనివాస్, వీఆర్వో మహాలక్ష్మి, మహిళా పోలీస్ భవానీ, గ్రామ ప్రముఖులు పిల్లా బసవరాజు, తోరాటి శ్రీనివాస్, దానేటి శరత్ చేతులు మీదుగా బహుమతులను అందజేశారు.

కె.గంగవరం: మండల పరిధిలోని గ్రామాల్లో శనివారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండలకేంద్రం కె.గంగవరంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ మృత్యుంజరావు, ఎంపీడీఓ ఎస్. శ్రీనివాసరావులు మాట్లాడుతూ ప్రలోభాలకు లోను కాకుండా ప్రతి ఒక్కరూ నిజాయితీగా ఓటు వేయాలని సూచించారు. పలు గ్రామాల్లో రెవెన్యూ సిబ్బంది సీనియర్ ఓటర్లనును ఘనంగా సన్మానించారు. పాఠశాలల్లో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించి గెలుపొంది విజేతలకు బహుమతులు అందించారు. కె.గంగవరంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ కోటి లక్ష్మీనరసమ్మ, హెచ్‌ఎం వెంకటేశ్వరరావు, ఆర్‌ఐ వెంకట్రావు పాల్గొన్నారు.

కాజులూరు: కాజులూరు మండల గ్రామాల్లో శనివారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని అధికారులు, నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల తహసీల్దారు జీఆర్ ఠాగూర్ ఆధ్వర్యంలో ఓటుహక్కు వినియోగంపై స్థానికులతో ప్రతిజ్ఞ చేయించి, మహిళలతో ర్యాలీలు నిర్వహించారు. కాజులూరు, గొల్లపాలెం తదితర గ్రామాలలోని పాఠశాలల్లో విద్యార్థులకు రంగవల్లి పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. పలువురు సీనియర్ ఓటర్లను నాయకులు, అధికారులు ఘనంగా సన్మానించారు.

రాయవరం: ప్రజాస్వామ్య మనుగడ ఓటు హక్కు పునాదులపై ఉందని తహసీల్దారు ఐ.పి.శెట్టి పేర్కొన్నారు. రాయవరం తహసీల్దార్ కార్యాలయం వద్ద జాతీయ ఓటరు దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. పంచాయతీల వద్ద రంగవల్లుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



అంగర ఉన్నత పాఠశాలలో సీనియర్ సిటిజన్‌ను సత్కరిస్తున్న ప్రజా ప్రతినిధులు

రామచంద్రపురం రూరల్: మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో జాతీయ ఓటరు దినోత్సవం పురస్కరించుకుని ఆర్డీఓ దేవరకొండ అఖిల ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా ఎంపీడీఓ కార్యాలయం వద్ద మానవహారం, పట్టణ పరిధిలో మున్సిపల్ కార్యాలయం నుంచి నినాదాలతో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించి ఓటు హక్కుకి ఉన్న ప్రాధాన్యత, ఆవశ్యకతలపై అవగాహన కల్పించారు. ఓటు హక్కుపై వక్తృత్వ, ముగ్గుల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. తహసీల్దార్ ఎం.సావిత్రి, మున్సిపల్ కమిషనర్ నాయుడు, డిప్యూటీ తహసీల్దార్‌మాధురి పాల్గొన్నారు.



రామచంద్రపురంలో సీనియర్ సిటిజన్‌లను సత్కరిస్తున్న ఆర్డీఓ అఖిల

కోనసీమ క్రీడోత్సవంలో విద్యార్థిని ప్రతిభ



లక్ష్మీప్రియ

కె.గంగవరం: ఇటీవల అమలాపురంలో జరిగిన ×కోనసీమ క్రీడోత్సవం– ఆటలతో ఆరోగ్యం₹ క్రీడా పోటీలలో కుందూరు ఉన్నత పాఠశాల విద్యార్థిని కుందన లక్ష్మీప్రియ ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు హెచ్ఎం చింతలపూడి ఆదినారాయణ, వ్యాయామ ఉపాధ్యాయులు అయినవర్తి వీర వెంకట సత్యనారాయణ తెలిపారు. జిల్లా స్థాయిలో బాలికల 100 మీటర్ల పరుగు విభాగంలో ద్వితీయ స్థానం, లాంగ్ జంప్ విభాగంలో ప్రథమ స్థానం సాధించినట్లు పేర్కొన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన లక్ష్మీప్రియను ఎంపీపీ పంపన నాగమణి, సర్పంచ్ పంపన సత్యానందం, విద్యా కమిటీ చైర్మన్ వెంకట సత్యనారాయణ, సీర్రా సురేష్, గ్రామ పెద్దలు అభినందించారు.